






# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

08 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in





### వరద నష్టం పనులకు రూ.11,713.49 కోట్లు

# విడుదల చేయండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి
- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఆ మూడు జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి**

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలన్నారు.

## రైతాంగ వ్యతిరేక చర్యలు

# మానుకోవాలి

### సీఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించడంతో పాటు మద్దతు ధరతో పాటే రైతుల అకౌంట్లలో బోనస్ వేయాలని లేఖలో కోరిన పెద్ది సుదర్శన్ రెడ్డి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి..

**విషయం :** రైతు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లింపుల గురించి

రైతుపండించిన ధాన్యానికి బోనస్ గురించి గత ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించారు.అందులో ప్రధానమైనది వరి పంట.ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు.ఆనాడు ఉన్న 2183 రూపాయల మద్దతు దరను మ్యానిఫేస్టోలో 500/- రూపాయలను కలుపుతూ విడుదల చేసారు.సదరు దర దొడ్డు రకాలకు ఉన్నది.అయితే సన్న రకానికే మద్దతు దర ఇస్తాం దొడ్డు రకం ధాన్యానికి ఇవ్వమంటూ మోసపూరిత ప్రకటన చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో నేడు వరి సాగైన విస్తీర్ణం సుమారు 60,39,000 వేల ఎకరాలు.దిగుబడి అంచనా ఈ ఖరీఫ్ కు1,46,28,000 మెట్రిక్ టన్నులు ఇందులో సన్న రకాల సాగు విస్థిర్ణం 36,80,000 ఎకరాలు.. సన్నదాన్యం దిగుబడి అంచనా 88,09,000 మెట్రిక్ టన్నులు,దొడ్డు రకాల సాగు విస్థీర్ణం 23,59,000 ఎకరాలుంటే, దొడ్డు ధాన్యం దిగుబడి అంచనా 58,18,000 మెట్రిక్ టన్నులుగా ఉందని ప్రభుత్వం ఇటివల అంచనా వేసినట్టు ప్రకటన చేసింది.మొత్తం అన్ని రకాల ధాన్యాలకు 500 బోనస్ ఇవ్వాలనే బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. రైతు వ్యతిరేక,రైతులను ఆగం చేసి నిర్ణయాలు కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తే వారి నాశనం వారే కొనితెచ్చుకున్న వారవుతారు..

ఈ ఖరీఫ్ కు అంచనా వేసిన 1,46,28000 మెట్రిక్ టన్నుల దాన్యానికి బోనస్ 500 రూపాయలు అంటే సుమారు 7314 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. సన్న రకాలకు సంబందించి 88,09,000 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారో అందుకు సంబందించి కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు దర 2320 రూపాయలుగా ఉంది.హామీ ఇచ్చిన 500 బోనస్ కలుపుకుని 2820/- రూపాయలు అవుతుంది..అంటే సన్నరకం దాన్యానికి సుమారు 4404 కోట్ల రూపాయల బోనస్,దొడ్డు రకం వడ్లకు 2909 కోట్ల రూపాయలు బోనస్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.. ఈ మొత్తం దాన్యంలో కోతలు పెడుతూ ప్రభుత్వం క 47 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కొనుగోలు చేస్తుంది..ఈ ధాన్యానికి 2350 కోట్లు వెచ్చిస్తుంది..అంటే మొత్తం ధాన్యం కు ఇచ్చే బోనస్ 7314 కోట్లు ఉంటే ప్రభుత్వం రైతును మోసం చేస్తూ కేవలం 2350కోట్లు మాత్రమే బోనస్



చెల్లించే విదంగా కొర్రీలు,కోతలు పెడుతుంది..ఈ చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుకోలు కేంద్రాల వద్ద అమ్మితేనే బోనస్ ఇస్తామనటం సరైనది కాదు.. క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ వద్ద రైతు వివరాలు,పంట విస్థీర్ణం వివరాలు నమోదై ఉన్నాయి.దాని ఆదారంగా దిగుబడిని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.అంచనా వేసిన మొత్తం ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. సన్నరకం బోనస్ తో కలిపి 2820 రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంది.ప్రైవేటు వ్యాపారులు,మిల్లర్లు,ఇతర ట్రేడర్లు ఇప్పటికే పచ్చి వడ్లను తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా 2600/- రూపాయల నుండి 3000/- రూపాయలు వరకు మార్కెట్ లో అమ్ముడవుతుంది..అలా జరిగినప్పుడు రైతులు తమ పంటకు ఎక్కువ దర వచ్చే చోటనే అమ్ముకుంటారు..కాంగ్రేస్ ప్రభుత్వం బోనస్ తో కలుపుకున్నా 2820 రూపాయలు మాత్రమే అవుతున్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మితే రైతుకు 200 రూపాయల నష్టం జరుగుతుంది..రైతులు ప్రభుత్వ కేంద్రాల్లో పంటను అమ్మలేదనే సాకుతో బోనస్ ను ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తుంది..ప్రదానంగా రైతు ఎక్కడ తన ధాన్యాన్ని అమ్మినా బోనస్ ను చెల్లించాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.. ఉదాహరణకు ఒక రైతు తన ఎకరం సాగు చేసి 30 క్వింటాల్ల పంట వచ్చింది అనుకున్నప్పుడు సదరు రైతు పండించిన పంట వ్యవసాయ శాఖ క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో నమోదు అయి ఉంటుంది కాబట్టి,సదరు రైతు ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకున్నా అతని 30 క్వింటాళ్ళకు సంబందించిన 15వేల రూపాయలను సదరు రైతు ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.



# ప్రజావాణిలో 9 దరఖాస్తులు

## సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 7:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు 9 దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అందజేసినట్లు ఆయన తెలిపారు. వాటిని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కు ఒకటి, మిర్యాలగూడ తహసీల్దార్ కు 4, జిల్లా మత్స్య శాఖకు 2, మండల పరిషత్ వేములపల్లి కు 1, తహసీల్దార్ తిరుమలగిరి సాగర్ కు 1 లకు అందజేశారు. ప్రజావాణిలో డిఎఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, వ్యవసాయ శాఖ ఏడీఏ బి. దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎఎస్పిడబ్లుఓ వెంకటకృష్ణ, ఐసీడిఎస్ సూపర్ వైజర్ పద్మ, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్, పోలీస్, ఎక్సయిజ్ అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ అక్టోబర్ 7నవభూమి:-**మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయం నూతన భవనాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్యాలయం అనేది గ్రామాల్లో దేవాలయం లాంటిదన్నారు. గ్రామ ప్రజలు ఎటువంటి సమస్య వచ్చిన మొదట సంప్రదించేది గ్రామ పంచాయితీ కార్యాలయం మాత్రమేనన్నారు.

నాయకులు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ లక్ష్మీ పురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి సమహరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఎఇ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఆవుల బక్కారెడ్డి, ఆవుల ప్రేమేందర్ రెడ్డి, కె.బసవయ్య గౌడ్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 7:-** మిర్యాలగూడ పట్టణం శంతినగర్ లో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి 20వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తూ భక్తులను అలరిస్తున్నారు. అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారి సన్నిధిలో మహోన్నత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

3000 మంది భక్తులకు అభ్యాస్ టెక్నో స్కూల్స్ అధినేత వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత దంపతులు అన్నదాన వితరణ చేయడం జరిగింది అలాగే కార్యక్రమానికి విచ్చేసిన మహిళా భక్తులందరికీ అమ్మవారి కుంకుమ గాజులు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వార్డు కౌన్సిలర్ పొదిల వెంకన్న, కౌన్సిలర్ ఖాదర్ బాయ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

20 సంవత్సరాలుగా ఇంతటి ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీనీ అభినందించారు. అన్నదానం అందించిన దాతలు వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత దంపతులను, భవాని స్వాములందరికీ నిత్యాన దానం అందిస్తున్న గోపాలకృష్ణ లక్ష్మీదంపతులను దేవాలయ అధ్యక్షులు కొమ్మన పట్టాభిరామ్, కమిటీ వారు శాలువాతో సత్కరించి అభినం దనలను తెలిపారు. రాత్రి అమ్మవారి సంబరము అగ్నిగుండ మహోత్సవం ఏర్పాటు చేశారు. భవాని మాలధరించిన రెండు వందల మంది భక్తులు అగ్నిగుండంలో నడిచి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. మాలధారణ స్వాములే కాకుండా మామూలు భక్తులు కూడా అగ్నిగుండంలో నడిచి ఆ భక్తి పార వశ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో వనమాల యాదగిరి అభిమాల నరసయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, మల్లయ్య, శ్రీను, భాస్కర్, సుజాత ప్రేమలత లక్ష్మి పద్మ నలినిలు పాల్గొన్నారు





# పాలస్తీనాపై ఇజ్రయిల్ దాడులు ఆపాలి

## ఎంసిపిఐయు నేతలు

**మిర్యాలగూడ అక్టోబర్ 7 నవభూమి :-**వామపక్ష పార్టీల పిలుపుమేరకు ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలస్తిన ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని అనేక దేశాలలో పాలస్తీనకు అనుకూలంగా సోమవారం సంఘీభావం తెలిపారు. స్థానిక సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసిపిఐయు సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ అమెరికా దేశం ఆయుధాల సరఫరాను ఇజ్రాయిల్ కు ఆపాలని పాలస్తీన ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని పాలస్తీన ప్రజలపై అణచి వేత నుండి ఐక్య రాజ్య సమితి కల్పించుకొని విముక్తిని కల్పించాలని అన్నారు ప్రపంచ దేశాలలో పాలసీన ప్రజలకు అనుకూలంగా సంఘీభావం తెలుపుతూ ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలు కూడా ప్రజలు జరుపుతున్నారు అన్నారు 2023 అక్టోబర్ 7 నుంచి యుద్ధం ప్రారంభమైన నుండి నేటి వరకు వేలాదిమంది పాలస్తిన ప్రజలు మరణించారని అన్నారు లక్షలాదిమంది నివాసాలు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు ప్రపంచమంతా యుద్ధం వద్దు శాంతి కావాలని కోరుకుంటే అమెరికా తన స్వార్థం కోసం తన ఆయుధాలను అమ్ముకో వడం కోసం, తమ చెప్పుచేతల్లో పెట్టుకో వడానికి ఆయుధాలను సరఫరా చేస్తూ ప్రపంచ మానవాళి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు వెంటనే ఇజ్రాయిల్ యుద్ధం ఆపి పాలస్తీనా ప్రజలకు విముక్తిని కలిగించాలని అన్నారు.




కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు కిరణ్ ఇమ్మానియేల్ భారత్ వినయ్ రాజయ్య హరీష్ మురళి సందీప్ పాల్గొన్నారు

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు

**హుజూర్ నగర్ నవ భూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి దివంగత నలమాద పురుషోత్త రెడ్డి చిత్రపటానికి హైదరాబాదులోని కొండాపూర్ నివాసం లో సోమవారం పూలమాలలు వేసి హుజూర్నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ,, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఎస్ ఎమ్ రఫీ, వంద్ల నాగరాజు దేవిశెట్టి రామ్మూర్తి, నక్క నరేష్, వట్టికూటి మహేష్, జెట్టి తేజస్, ఒగ్గు విశాఖ,

నియోజకవర్గ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షుడు దొంతగాని రాజా రమేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, మధు, నరేష్, తండు వెంకన్న, లక్ష్మణ్ భావన



ఆదినారాయణ, రమేష్, సందీప్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి నూతన తహసిల్దార్‌గా మందడి మహేందర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 07:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం నూతన తాసిల్దారుగా మందడి మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న బదిలీపై పోచంపల్లి తాసిల్దార్ గా వచ్చారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి బదిలీపై భువనగిరి ఎమ్మార్వో కార్యాలయం కి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇరువురు తాసిల్దారులకు రెవెన్యూ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ నాగేశ్వరరావు, సూపర్ ఇండెంట్ సైదిరెడ్డి,ఎమ్మారై వెంకట్ రెడ్డి, ఏ ఆర్ ఐ నర్సిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 07:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బీసీ కాలనీకి చెందిన రావుల నగేష్ ఇటీవల మృతిచెందగా జడ్పీహెచ్ఎస్ 2005-06ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి సుమారు 30,500 చందాలు పోగు చేసి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సాటి స్నేహితుడు అకాల మరణంతో కుటుంబం చిన్న భిన్నం కావడంతో స్నేహితులు అంతా కలిసి వారి కుటుంబ భరోసా కోసం తమవంతుగా ఆర్థిక సాయం చేస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భోగ సాయికుమార్, భారత బెనర్జీ,పుప్పాల రవి, కుక్కుడాల రాము, సైద గాని శ్రీకాంత్, గోలి సదానంద్, భాను ఉన్నారు.

# కొనసాగుతున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 07:** జలాల్పురంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దుర్గా కమిటీ సభ్యులు పోచంపల్లి మండలంలో సోమవారం జలాల్పురం గ్రామంలో గల శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఐదో రోజు అమ్మవారు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి మహిళలంతా కుంకుమార్చనలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల కుర్ల ఆగయ్య, ఎం యాదగిరి, శివలింగం, కే భాను, నవీన్, వంశీ, కిషన్, రాహుల్, శ్రీకాంత్, సాయి, తదితరులు ఉన్నారు.పోచంపల్లి మండలంలో సోమవారం జలాల్పురం గ్రామంలో గల శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఐదో రోజు అమ్మవారు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి మహిళలంతా కుంకుమార్చనలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల కుర్ల ఆగయ్య, ఎం యాదగిరి, శివలింగం, కే భాను, నవీన్, వంశీ, కిషన్, రాహుల్, శ్రీకాంత్, సాయి, తదితరులు ఉన్నారు.



# కాల్వలో ప్రమాదవశాత్తూ మరణించిన అంగన్వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలి

## ■ సబ్ కలెక్టర్ అమిత్‌కు విన్నవించినా సిఐటీయు, ఎఐటీయుసి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 7:-** వేముల పల్లి మండలం రావువారిగూడెం అంగన్వాడి టీచర్ టీ.అనూష ప్రమాదవశాత్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందినదని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు ఎఐటీయుసి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటీయుసి నాయకులు మాట్లాడుతూ రావువారి గూడెం అంగన్వాడీ టీచర్ టి.అనూష కామేపల్లిలో అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జిగా పనిచేస్తూ విధులు నిర్వహిస్తూ తిరిగి వస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో పడి చనిపోయినదని వారన్నారు. ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నదన్నారు. రావువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో టీచర్గా విధులు నిర్వహిస్తూ సిడిపిఓ దామచర్ల ఆదేశానుసారంగా కామేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అదనంగా బాధ్యతలు నిర్వహిస్తున్నదని, విధి నిర్వహణలో భాగంగా ఈనెల 5న అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించి తిరిగి రావులవారిగూడెం వస్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి కొట్టుకుపోయి చనిపోయినది. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని వారన్నారు. ఆమె కుమారుడు, కూతురుకి ప్రభుత్వం బాధ్యతలు వహించి వారి చదువులకయ్యే ఖర్చునీ ప్రభుత్వమే భరించాలని వారన్నారు. అదేవిధంగా ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారన్నారు. ఆమె మీద ఆధారపడి కుటుంబనడిచేదని నేడు ఆ కుటుంబం దిక్కు తోచని పరిస్థితిలో ఉందని వారన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం మానవతా దృక్పథంతో 20 లక్షల రూపాయలు నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇచ్చి ఆదుకోవాలని వారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, ఆర్ఎస్ యాదవ్, సిఐటియు అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మ, సహాయ కార్యదర్శి టీ.అరుణ, సుజాత, ప్రమీల, కోశాధికారి రాదాబాయి, ధనలక్ష్మి, మాధవి, అలివేలు, లక్ష్మీ, లలిత, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎఐటీయుసి డివిజన్ కార్యదర్శి ఎండీ. సయీద్, ఎఐటీయుసి అంగన్వాడి టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బైరెడ్డి రాణి, సబిత, భవానీ, సక్కు, వనజ, వజ్రమ్మ పాల్గొన్నారు



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మెరుగైన సౌకర్యాలు

## ఎంపిడిఓ శర్మ

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 7:-** ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక యందు నిర్వహించిన సంయుక్త సమావేశంలో స్థానిక ఎంపీడీఓ శర్మ, మండల వ్యవసాయ అధికారి డిసైదానాయక్ లు పిఎసిఎస్ ఐకెపి సెంటర్ల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనల మీద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నల్గొండ ఆదేశానుసారం దాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీటి సదుపాయం రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను గురించి సన్నరకం ధాన్యం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిర్వహించాలని సూచించారు మండలంలోని అవంతిపురంలో రెండు, తుంగపాడు, తడకమల్ల రాయినిపాలెం, కాల్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఏపిఎం, సిసి, ఏఈఓలు షఫీ, రమేష్, బిందు, గోపి, ఆఫ్రిన్ పాల్గొన్నారు



# నర్సింహారాజు బాధ్యతలు స్వీకరణ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా టి. నరసింహ రాజు సోమవారం బాధ్యతలు చెప్పటారు. గతంలో పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా ఉన్న నవీన్ కుమార్ రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు గాని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామన్నారు. బాలానగర్ పరిధిలోని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# లింగగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి:** మండలం లోని లింగగిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2007-08 బ్యాచ్ పదవ తరగతి విద్యారులు ఆత్మీయ సమ్మేళనం ఘనం గా నిర్వహించారు పూర్వ విద్యార్థులు ,గురువులు తమ అనుభవాలను పాఠశాల తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు , పూర్వ విద్యార్థులు 16 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషం గా ఉందని బాల్య స్మృతులు మళ్లీ గుర్తుకు వచ్చాయని తెలిపారు, అలనాటి గురువులను ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,జహూర్,రాఘవరెడ్డి, శ్రీను పూర్వ విద్యార్థులు చిలక వీరయ్య,గోపి,మహేష్,రామ నాథం,రిహానా,సౌజన్య పాల్గొన్నారు

